
# ఆలు-ఎ.బి.సి.

## ముర్లు మహంతి మోహనరావు

'అక్కా మనం సాయంకాలం పిజ్జా కార్నర్‌కి పోదాం' అంది మా బాబాయి కూతురు సీమ. అది మాట్లాడితే పేరుకు తగ్గట్టు సీమ టపాకాయలా మాట్లాడుతుంది. దాని మాటలకి థౌసండ్‌వాలా లడీ చిన్నబోతుంది. దానికి కారణం అది దీపావళి రోజు పుట్టడమే అంటాడు దాని మామయ్య. అతను కాల్చిన సీమ టపాకాయల ధాటికి తట్టుకోలేక పురిటి నొప్పులు వచ్చి ఇంట్లోనే డెలివరీ అయ్యింది మా పిన్ని. హైదరాబాద్ ఇప్పుడు పిజ్జాలకు ప్రసిద్ధి. గల్లీగల్లీల్లో పిజ్జా కార్నర్‌లు, జంక్‌ఫుడ్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో బర్గర్లతో కాలేజీ కుర్రకారు కాపురాలు చేస్తున్నారు.



దోసె, పావుబాజి, మిర్చి అంటూ కాస్త సెలెక్టెడ్‌గా వుండేది తింటున్నారు మిడిల్ ఏజ్ గ్రూపు. ఇడ్లీ, కారపు పొడితో వాతాపిజీర్ణం అనుకుంటూ త్రేన్చేస్తున్నారు పెద్దలు. నగర జీవితంలో డైవర్సిటీ అన్నది చివరకు ఆహారపు అలవాట్లదాకా వ్యాపించింది.

వెహికల్‌పై పోతే హెల్మెట్ ప్రాబ్లమ్‌తో పాటు ట్రాఫిక్‌కి జడిసి దర్జాగా నడుచుకుంటూ పోవడమే బెటరని సీమతో కలిసి క్రాస్‌రోడ్డులో నున్న పిజ్జా కార్నర్ చేరుకునేటప్పటికీ క్రాక్ ఎక్కినంత పనైంది. టైం చూసుకుంటే ఆరున్నర దాటింది. అంటే బండి మీద అయితే ఇరవై నిమిషాలు. నడిస్తే అరగంట పట్టింది. పదినిమిషాలు సేఫైనా పెట్రోలు ఆదా అనుకున్నాను. కార్నర్‌లో క్యాష్ కౌంటర్ వుంది. అక్కడ తినుబండారాల అమ్మ




కాలు జరుగుతున్నాయి. చిన్న సైజు హోటల్ కంటే పెద్దది. పెద్ద సైజు హోటల్ కంటే చిన్నదిగా వుంది. ఎంట్రెన్స్‌లో ''ఆలు- ఎబిసి'' పెద్ద బోర్డుంది. ఇదేంటబ్బా! బాలు ఎబిసి సినిమాలాగ ఆలు ఎబిసి ఏంటబ్బా!! ఆలు అంటే బంగాళదుంప. ఎబిసి అంటే ఏంటీ బ్యూరో ఆఫ్ కరప్షన్... ఛా... ఈ బంగాళదుంపకి దీనికి కనెక్షనా? మదిలో ఒకటే అల జడి. ''సీమ ఏంటే ఈ పేరు ఇలా వుందేం'' అని అడిగాను.

''పేరు ఎవడికి కావలి? పిజ్జా బాగుంటే కొరుక్కుతినడమే మా పని'' జవాబిచ్చింది.

''మేడమ్ ఫైవ్ రుపీస్'' చేయి చాచాడు బిచ్చగాడు. చేయి చాచాడు అనేకంటే డిమాండ్ చేశాడు అంటే బాగుంటుందేమో!

'కుర్రకార్లకి హగ్గింగ్, రాజకీయ నాయకులకి రిగ్గింగు, బిచ్చగాళ్లకి మనిషి కనిపిస్తే చాలు బెగ్గింగ్. ఇదో పెద్ద న్యూసెన్స్‌అయిపోయిందక్కా!' మినీ కవితలా చెప్పింది సీమ. కార్నర్ ప్లేసులోనున్న టేబుల్ దగ్గర కూర్చున్నాం. ఒక పక్క సర్వీసింగు, మరో పక్క సెల్ఫ్ సర్వీసింగు. రెండు భాగాలుగా నడుస్తోంది ఆ హోటల్. వచ్చిపోయే కస్టమర్స్‌తో ఫెళ-ఫెళ లాడుతోంది ఆ కార్నర్. సూపర్‌వైజర్ వచ్చి మెను కార్డ్ ఇచ్చాడు. 'ఆలు ఎబిసి అంటే ఏమిటీ?' వుండబట్టలేక అడిగాను.

'నో క్విజ్ క్వశ్చన్ ఆంటీ! ఓన్లీ బజ్జీ యా పిజ్జా క్వశ్చన్!' వాడి జవాబు కంటే నన్ను ఆంటీ అని ఎడ్రస్ చేసినందుకు బాధపడ్డాను. మంచినీళ్ల గ్లాసు అందించాడు సర్వర్ వచ్చి. ఆలు- ఎబిసి అంటే....? వాడి ముఖం చూశాను. 'ఐ లవ్ యూ... ఐమీన్ ఎబిసి అంటే' అని చెప్పి వెనుతిరిగి చూడకుండా వెళ్లిపోయాడు. అతని ప్రవర్తనకి నా బుర్ర వేడెక్కిపోయింది. వీడి దుంపతెగ బంగాళ దుంపలు తినే వాళ్లకి కూడా లవర్స్ వుంటారా అనుకున్నాను.

''అక్కా ఇక్కడ లస్సీ చాలా బాగుంటుంది. తాగుదాం'' అంది సీమ. నా బుర్ర వేడెక్కిపోయినట్లు గ్రహించిదేమో! ''పిజ్జా అన్నావుగా అది ముందు తిను దాని సంగతి తర్వాత చూద్దాము'' అన్నాను. వాడి మీద వేడి దాని మీద చూపించాను.

అటు పక్క కార్నర్‌లో పెద్ద బేసిన్లో నూడుల్స్ వేసి దాంట్లో రకరకాల పొడులు కుమ్మరించి, పెద్ద హస్తంతో నూడుల్స్‌ని కలియబెట్టి నిలువెత్తు ఎగరేసి పట్టుకుంటున్నాడు. ఓ నడ్డిముక్కు కుర్రాడు. దాంట్లో రెండు గుడ్లు పగులగొట్టి పడేశాడు. మళ్లీ బాగా కలియబెట్టి ఈసారి రూఫ్ లెవల్ వరకూ ఎగరేసి హస్తంతో పట్టుకున్నాడు. చూచేవాళ్లకది ఆటలా కనిపిస్తుంది. అలా పొగలతో సెగల్తో ఘుమఘుమ వాసనల్తో వున్న ఓ పదార్థాన్ని మరో ప్లేటులో గుమ్మరించాడు.

' ఆ... ప్లేట్ రెడీ....'అని గావు కేక పెట్టేడు. సర్వర్ కోసం.

'కోక్కో...కోడి బాగుంది...' ఎవడ్రా ఈ పాట పెట్టింది. కోడి-కోడి రాసుకుంటే బర్డ్‌ఫ్లూ వచ్చినట్టు. అసలే కోళ్లు కొక్కెర వ్యాధితో చస్తుంటే కోడిబాగుంటుందంటాడు.' పక్కనే వున్న కస్టమర్ కేకలు వేశాడు. దూరంగా డెక్ దగ్గర కూర్చున్న వ్యక్తి కేసి చూసి. అప్పుడే పడింది నా దృష్టి అతడిపై. అతను కాస్త ఎర్రగా నడ్డిముక్కుతో, చెరిగిన క్రాఫ్‌తో నేపాలి పిల్లోడిలా వున్నాడు.

'జీ ...సాబ్... మాఫ్ కిజియే.... వేరే పాట వేస్తాను'అని మరో సిడి ఆన్ చేశాడు.

'మాయదారి సిన్నోడు నా మనసే లాగేసిండూ...'మిక్స్‌డ్ సాంగ్ వేశాడు. పక్కనున్న వాడి ముఖం జయమాలిని ముఖంలా వెలిగిపోయింది.

కానీ నా మనసు ఆ సిడి సిన్నోడి మీదకి లాగేసింది. వాడ్ని ఎక్కడో చూశాను... ఎక్కడ చూశాను? బుర్ర గోక్కున్నాను చుంద్రుపోయేటట్టు. అప్పుడు గుర్తొచ్చింది. నే చదువుకున్న క్లాసులో ఎప్పుడూ బుర్ర గోక్కుంటూ వుండే అబ్బాయి. నేననుకున్నదే తడవుగా దూరంగా ఆ అబ్బాయి కూడా బుర్ర గోక్కున్నాడు. నా అనుమానం నిజమే అయింది. వాడి పేరు.... గుర్తుకి రావడం లేదు. చిన్నప్పుడు ఐస్‌ఫ్రూట్ తింటుంటే నాకాస్త పెట్టు... అంటూ నా వెంట పడేవాడు. పోనీలే అని కొంచెం కొరుక్కోమని నోట్లో పెడితే మొత్తం కొరుక్కుని కిచ... కిచ...నవ్వి వెళ్లిపోయేవాడు. వాడికి అప్పలమ్మ చేసిన పునుగులంటే ఇష్టం. అప్పట్లో పిజ్జాలు, పావుబాజీలు, అరకిలో బాజీలు ఎక్కడివి? స్కూల్ విడిచి పెట్టగానే గేటు బయట దూరంగా వున్న అప్పలమ్మ దగ్గరకి పరుగుతీసేవాడు. వాడి తండ్రి షిప్‌యార్డులో పని చేసేవాడు. విశాఖపట్నంలో చలికాలంలో స్వెట్టర్లు అమ్ముకోవడానికి వచ్చిన నేపాలీ పిల్లతో 'అపవిత్ర బంధం' కోసం ట్రై చేశాడు. నేపాలీలందరూ వున్ని బట్టలతో దండెత్తి వాడి బట్టలు విప్పి తగిన దేహశుద్ధి చేసి నేపాలి అమ్మాయితో పర్మినెంటు పవిత్ర బంధం వుండేటట్టు చేశారు. వాళ్లకి పుట్టిన వాడే ఈ అబ్బాయి. అందుకే తల్లిలా నేపాలీ పోలికలతో వుండేవాడు. బాగా చదువుకునేవాడు. హిందీతో పాటు తెలుగు కూడా బాగానే మాట్లాడేవాడు.

కౌంటర్ దగ్గరకి పోయి 'హలో...అన్నాను.

నమస్తే... మేడమ్! క్యా చాహియే' అన్నాడు కోతిలా నవ్వుతూ...

అప్పుడు గుర్తొచ్చింది. అతని పేరు ఆంజనేయులు అని. చిన్నప్పుడు బజరంగబలి, ఇంజినాయులు అని నిక్‌నేమ్స్‌తో పిలిచేవారు. ఏ పేరుతో పిలిచినా నవ్వేసేవాడు.

'ఆంజనేయులు నన్ను గుర్తుపట్టలేదా?' అడిగాను.

'తమరేమైనా రాణి ముఖర్జీయా? కత్రినాకైఫా? గుర్తుపట్టడానికి' తిరిగి ప్రశ్నించాడు.

'మనిద్దరం విశాఖపట్నంలో చావులమద్దెలం దగ్గర వున్న స్కూల్లో చదువుకునేవాళ్లం. చిన్నప్పుడు నా దగ్గర ఐస్‌ఫ్రూట్ కొరుక్కుతినేవాడివి గుర్తొచ్చిందా?' అని అతని కళ్లలోకి చూస్తూ అడిగాను.

వెంటనే పాతికేళ్ల ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లిపోయాడు. నా కళ్లలోకి చూస్తూ... '' ఆ... గుర్తుకొచ్చింది...నీ పేరు భారతి కదూ....చిన్న స్కర్ట్ వేసుకుని వస్తే అప్పుడు నీ స్కర్ట్ మీదకి లేపి చూడ్డానికి ట్రై చేస్తే... నా బుర్ర మీద మొట్టికాయ పెట్టావు. ఇప్పటికీ ఆ కాయ అలాగే వుండిపోయింది. అని నెత్తి తడుము కొని ఇప్పుడా ఛాన్స్ అస్సలు లేదులే'' అంటూ నా పంజాబీ సూట్‌ని కిందామీదా చూశాడు.

నువ్వు ఎంత ఎదిగినా కోతి పనులు మానలేదు. ఇంజనాయులు అన్నాను. నన్ను చూసి అతని ముఖం లైట్‌కాంతిలా వెలిగిపోయింది.

నన్ను, సీమని లోపలున్న మరో రూంలోకి తీసుకెళ్లాడు. 'ఇదేంటి ఈ రూం బార్‌లా వుంది' అన్నాను. 'రాత్రికి కళాకారులు వచ్చిపోతుంటారు. వారి కోసం చిన్న ఎరేంజ్‌మెంట్' అని జవాబిచ్చి తన సొంత విషయాలు చెప్పడం మొదలుపెట్టాడు.

''నాన్న అర్ధరాత్రి అగ్గిపిడుగు సినిమా చూసి వస్తుంటే పిడుగుపడి పోయాడు. అమ్మ తను అల్లిన కొత్త స్వెట్టర్ ఇవ్వడానికి మా ముఖ్యమంత్రి కొయిరాలా దగ్గరకి పోయింది. నేను ఎగ్రికల్చరల్ బిఎస్‌సి చేశాను. ప్రస్తుతం ఈ పిజ్జా కార్నర్ రన్ చేస్తున్నాను.''

''అయ్యో పాపం నాన్న పోయాడా? అల్లరి పిడుగు చూసుంటే ఇలా జరిగేది కాదేమో! విధి వక్రించడం అంటే అదే మరి!'' సానుభూతిగా అన్నాను. అయినా ఎజిబిఎస్‌సి చేసినవాడివి ఇలా బజ్జీలు, పిజ్జాలు అమ్ముకోవడం ఎంటీ? చిన్నప్పటి నీ పునుకుల బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు. దెప్పినట్లు అన్నాను.

'ఒకప్పుడు రైతులు పంటలు పండక ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు కరెంట్ షాక్‌తో పోతున్నారు. ప్రభుత్వాలు మారినా చావు తప్పడం లేదు. కోడి కూతతో లేచే రైతు కరెంట్ కోతతో శాశ్వత నిద్రపోతున్నాడు. కోళ్ల వ్యాపారం చేద్దామంటే బర్డ్‌ఫ్లూ, పెంచే వాళ్లకి ఫ్లూ! కూరగాయలు పండిద్దామంటే కూరలే 'గాయాల'తో వున్నాయి. అందుకే అన్నీ వదిలేసి ఈ వ్యాపారం. కూల్‌డ్రింక్స్ కిల్‌డ్రింక్స్ అన్నా, ఫాస్ట్‌ఫుడ్ వేస్ట్‌ఫుడ్ అన్నా ప్రజలు పొట్టకోసం తినకమానరు. ఆకలేసేవాడికి, బద్ధకస్తులకి నాసిరకమైనా పాసివంటలైనా కాస్త వేడిచేసి ముఖాన కొడితే అమృతంతో సమానంగా తింటాడు. కాస్త లాభసాటిగా వుందని ఇదే కంటిన్యూ చేస్తున్నాను' అది అతని బాధో....ప్రభుత్వాన్ని దెప్పుతున్నాడో తెలియకుండా జవాబిచ్చాడు.

'అక్కా! ఈ అంకుల్ సంగ్మా అంకుల్లా వున్నారు కదూ?' అందిసీమ

'సీమ మా సిస్టర్' పరిచయం చేశాను.

'పెంచుకుంటున్నావా?' కోతిలా నవ్వుతూ అడిగాడు.

'పెంచుకోవడానికి నేనేమైనా కోడిపిల్లనా...కుక్కపిల్లనా'కయ్ మంది సీమ.

'నువ్వు అంకుల్ చిప్స్ తింటావా? ఆంటీ చిప్స్ తింటావా? లాలి పాప్స్ తింటావా? అడిగాడు అతను.

'నేనేమీ లోలిపాపను కాదు నీ లాలిపాప్స్ తిన డానికి. అమ్మ లాలిపాట వినడానికి. ఐ యామ్ ఎంసెట్ ర్యాంకు హోల్డర్ని' గర్వంగా చెప్పింది. అప్పుడే వచ్చిన తన ఎంసెట్ రిజల్ట్స్ కలిపి.

'ఓ.కె. నో ఏంగ్రీ.... ఎసి పిజ్జా కొత్తగా వచ్చింది తిను' అంటూ సర్వర్‌కి ఆర్డర్ చెప్పాడు.

'అంకుల్ బయట కౌంటర్‌లో వెనుక చంద్రబాబు ఫోటో పెట్టుకున్నారు ఎందుకు? ఎవరైనా వైఎస్ బొమ్మనో... గాంధీ బొమ్మనో పెట్టుకుంటారు గానీ....!'క్వశ్చన్ బాక్స్ ఓపెన్ చేసింది సీమ

'అపోజిషన్ వాళ్లకే పవర్ ఎక్కువ వుంటుంది పాప. నాకు మన్మోహన్ సింగ్ అంటే ఇష్టం. కానీ అతని ఫోటో పెట్టుకోవద్దన్నారుగా అని చిన్న గెడ్డంతో వున్న బాబు ఫోటో పెట్టుకున్నా'

'అంకుల్ మరి మీ ముఖం నవ్వుతూ వుంది కానీ బాబు ముఖంలో నవ్వే వుండదుకదా!?'

'అతని నవ్వు వైఎస్ పీక్కున్నాడు.' కోతి పిల్లలా నవ్వి జవాబిచ్చాడు. అతనితో పాటు అందరూ నవ్వేశాం.

హైదరాబాద్‌లో వున్న వారం రోజులు పిజ్జా కార్నర్‌కి వెళ్లడం ఏదో ఒకటి తినడం. అతనితో మాట్లాడడం అలవాటైపోయింది. నాతో పాటు సీమకి కూడా.

'అంకుల్ మీ దగ్గర అందరూ చేతుల్తో తిన కుండా పుల్లలతో తింటున్నారు' సీమ ప్రశ్న.

'ప్రపంచ జనాభాలో మూడో వంతు మాత్రమే చేతుల్తో తింటారు. అందులో అధిక శాతం భారతీయులే. అసలు చేతులతో తింటేనే సౌకర్యంగా వుంటుందని ఈ మధ్య సర్వేలో తేలింది.' తనకు తెలిసిన ఎనాలిసిస్ చెప్పేడు.

'నీకు తెలుసా? నీ చేతులే నీకు శత్రువులు' ఎఫ్ ఎమ్ బ్యాండ్‌లో యాడ్ వినిపిస్తోంది రూంలో అప్పుడే. దాని సంగతేమిటి? అని సైగ చేసింది సీమ.

'మనం చేతులు బాగా కడుక్కుని తినాలని దాని అర్థం' చెప్పేడు ఆంజనేయులు.

'దీని మాటల్లో పడి అసలు విషయం మరిచిపోయాను. ఆలు– ఎబిసి అంటే ఏంటీ' ఈ సారి నేను ప్రశ్నించాను.

'నాపేరులో మొదటి అక్షరం, చివరి అక్షరం కలిపి 'ఆలు' అని, అలాగే ఎజిబిఎస్‌సిలో ఎబిసి అక్షరాలు తీసుకొని వెరైటీగా వుండాలని అలా పెట్టేను.' అంటూ కికికి... అని నవ్వేడు.

**'ఒకప్పుడు రైతులు పంటలు పండక ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు కరెంట్ షాక్‌తో పోతున్నారు. ప్రభుత్వాలు మారినా చావు తప్పడం లేదు. కోడి కూతతో లేచే రైతు కరెంట్ కోతతో శాశ్వత నిద్రపోతున్నాడు. కోళ్ల వ్యాపారం చేద్దామంటే బర్డ్‌ఫ్లూ, పెంచే వాళ్లకి ఫ్లూ! కూరగాయలు పండిద్దామంటే కూరలే 'గాయాల'తో వున్నాయి. అందుకే అన్నీ వదిలేసి ఈ వ్యాపారం. కూల్‌డ్రింక్స్ కిల్‌డ్రింక్స్ అన్నా, ఫాస్ట్‌ఫుడ్ వేస్ట్‌ఫుడ్ అన్నా ప్రజలు పొట్టకోసం తినకమానరు. ఆకలేసేవాడికి, బద్ధకస్తులకి నాసిరకమైనా పాసివంటలైనా కాస్త వేడిచేసి ముఖాన కొడితే అమృతంతో సమానంగా తింటాడు. కాస్త లాభసాటిగా వుందని ఇదే కంటిన్యూ చేస్తున్నాను' అది అతని బాధో....ప్రభుత్వాన్ని దెప్పుతున్నాడో తెలియకుండా జవాబిచ్చాడు.**

నాక్కూడా నవ్వు ఆగింది కాదు. ఇప్పుడు నేనో జలక్ ఇవ్వాలనుకున్నాను. 'ఆలు నీ హోటల్ మీద చిన్న కంప్లయింట్ వచ్చింది హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి. నాసిరకం మెటీరియల్స్‌తో వంటకాలు చేస్తున్నావని, లోపలి రూంలో సిట్టింగ్స్ పెడుతున్నావని, వారంరోజుల నా అబ్జర్వేషన్‌లో అదినిజమని తేలింది. నీ మీద లీగల్ యాక్షన్ తీసుకుంటున్నాను' అన్నాను.

'తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టడం అంటే ఇదే మరి! అసలు నీకేం అధికారం వుందని నా మీద యాక్షన్ తీసుకోవడానికి?' కాస్త పొగరుగానే ప్రశ్నించాడు.

'ఐ యామ్ భారతీ... ఫ్రమ్ విజిలెన్స్' రీసెంట్‌గా ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చాను. నా ఐడి చూపించాను. ఈ సారి నోరు తెరవడం అతని పనైంది.

'ఏంట్రా ఆంజనేయులు కొత్త కళాకారులా? మన సెంటర్‌కి వచ్చేరు. కితకితలు సినిమాకి పోదాం పద' అంటూ అక్కడికి వచ్చిన అతని మిత్రుడు నన్ను ఎగాదిగా చూసి పలకరించాడు.

'చాల్లేరా! నా క్లాసుమేటు పెట్టిన దురదల్తోనే చస్తుంటే మధ్యన నీ కితకితలేంటి' అంటూ ఒళ్లు గోక్కోవడం ఆలు ఎబిసి వంతైంది.

★